సిలిండర్ల
ఆటో బీభత్సం



2



2

రోడ్డు భద్రతపై
ప్రజలకు అవగాహన



AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH. TRUST. TREND
www.aksharatoday.in


## గోపాల్‌పేట్ బస్టాండ్‌ను పునర్నిర్మించాం..: ఎమ్మెల్యే



**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గోపాల్‌పేట్ బస్టాండ్‌ను రూ. 40లక్షలతో పునర్నిర్మించామని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బస్టాండ్‌ను ప్రారంభించారు. గోపాల్‌పేట్ బస్టాండ్ ఏళ్ల తరబడి కొనసాగిన నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రభుత్వాలు, అధికారులు స్పందించకపోవడంతో ప్రజల్లో అసహనం పెరిగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వెంటనే బస్టాండ్‌కు మరమ్మతులు చేపట్టామని చెప్పారు.





## అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

**అక్షరటుడే నిజామాబాద్ క్రైం:** అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్లు, కరపత్రాలను సీపీ సాయి చైతన్య ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాలు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి టి.పరమేశ్వర్, అగ్నిమాపక కేంద్ర అధికారి ఏ.శంకర్ పాల్గొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 20 వరకు నిర్వహించబడతాయని.. ప్రతిరోజు ఒక్కో చోట ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని అగ్నిమాపక శాఖ అధికారి పేర్కొన్నారు. 'అగ్ని ప్రమాదాల నివారణ కోసం, సురక్షిత పాఠశాల, సురక్షితమైన ఆస్పత్రి, అగ్ని భద్రతపై అవగాహన కలిగిన సమాజం అవసరం' అనే నినాదంతో ప్రజలను చైతన్యవంతుల్ని చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

## విద్యుత్ సంస్థల్లో ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత హోదా కల్పించాలి



**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత హోదా కల్పించాలని ఎగ్జిస్టింగ్ సర్వీస్ రూల్స్, రెగ్యులర్ పోస్టులలోకి కన్వర్షన్ చేయాలని మాజీ ఎమ్మెల్యే జాజాల డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎల్లారెడ్డి డివిజన్ కార్యాలయంలో కార్మికులు నిర్వహించిన నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఎల్లారెడ్డి డివిజన్ కార్యాలయం వద్ద విద్యుత్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని ఎల్లారెడ్డి డివిజన్‌లో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. విద్యుత్ అర్టిజన్, అన్ మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తూ జీతాలను పెంచడం జరిగిందని కాని.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అనాలోచిత పనుల వల్ల ఇటు ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.



# భానుడి భగభగ

జిల్లాలో భానుడు భగ్గుమంటున్నాడు. ఏప్రిల్ మధ్యలో ఉండగానే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. గత రెండు మూడు రోజులుగా ఎండ తీవ్రత ఊహించని స్థాయికి చేరుకుంది. మంగళవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల మార్కును దాటేశాయి. ఆర్మూర్ మండలం మచ్చర్లలో అత్యధికంగా 43.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, కామారెడ్డి జిల్లా భిక్కనూరులో 42.9 డిగ్రీలుగా నమోదైంది. జిల్లా వ్యాప్తంగా వీస్తున్న వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

- అక్షరటుడే, భీమ్‌గల్

- జిల్లాలో మండుతున్న ఎండలు
- రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు
- రాష్ట్రంలోనే అత్యధికంగా మచ్చర్లలో 43.3 డిగ్రీలు
- వడగాల్పులతో జనం బెంబేలెత్తుతున్న వైనం

ఉదయం 9 గంటల నుంచే ఎండ వేడి మొదలవుతుంది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కాలు బయట పెట్టలేని పరిస్థితి. ప్రధాన రహదారులు, వ్యాపార సముదాయాలు జనం లేక వెలవెలబోతున్నాయి. మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ ఖాళీగా దర్శనం ఇస్తున్నాయి. వేడి గాలుల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### జాగ్రత్తలు పాటించాలి

పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో జిల్లా ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. వడదెబ్బ తగలకుండా ప్రజలు ఈ కింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఓఆర్ఎస్, మజ్జిగ, నిమ్మరసం వంటివి అధికంగా తీసుకోవాలి. అత్యవసర పనులు ఉంటే ఉదయం 10 గంటల లోపు లేదా సాయంత్రం 5 గంటల తర్వాతే చూసుకోవాలి. ఎవరైనా స్పృహ కోల్పోయినా లేదా విపరీతమైన జ్వరంతో బాధపడినా వెంటనే నీడలోకి చేర్చి తడి బట్టతో ఒళ్లు తుడవాలి.

### రానున్న రోజుల్లో మరింత ముప్పు?

రాబోయే వారం రోజుల పాటు ఎండ తీవ్రత ఇలాగే ఉంటుందని, ఉష్ణోగ్రతలు మరో 1 నుంచి 2 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ యంత్రాంగాన్ని ఆదేశించారు.

**ఇటీవల నమోదైన ఉష్ణోగ్రతలు**

| తేది | గరిష్టం | కనిష్టం |
|---|---|---|
| 07 | 37.6 | 23.7 |
| 08 | 37.5 | 23.9 |
| 09 | 38.6 | 24.8 |
| 10 | 38.2 | 24.6 |
| 11 | 39.1 | 24.6 |
| 12 | 40.1 | 25.6 |
| 13 | 40.7 | 26.7 |
| 14 | 42.4 | 29.2 |

## సనాతన ధర్మ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



**అక్షరటుడే, నిజామాబాద్ అర్బన్:** సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యా భారతి అఖిలభారత అధికారి అయాచితుల లక్ష్మణరావు అన్నారు. నగరంలోని మూడో డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, మహాలక్ష్మి నగర్, సాయిటవర్స్ భాగ్యనగర్ కాలనీ వాసుల సంయుక్తంగా శ్రీనివాస నగర్ హనుమాన్ మందిరంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లక్ష్మణ్ రావు మాట్లాడుతూ భగవద్గీత పుస్తకాన్ని దాచుకోవడానికి కోసం కాకుండా నిత్యం పఠించాలని సూచించారు. హిందువులు కులవర్గాలకు అతీతంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కేదార నంద స్వామి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని తెలిపారు. అహల్య మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఔన్నతిని ప్రతిఒక్కరూ సంరక్షించాలని కోరారు. మల్లారం పిట్ల కృష్ణ మహరాజ్ మాట్లాడుతూ ప్రతి తల్లి తన కుమారుడిని శివాజీలా తీర్చిదిద్దాలని హిందూ ధర్మరక్షణకు ముందుండాలని తెలిపారు. కార్యక్రమంలో రామానంద్రాయ గౌరీదాస్, బాలరాజు, పుల్గం సుదర్శన్, శశికాంత్ జోషి, కార్పొరేటర్ ప్రసూన పాల్గొన్నారు.



## తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థలపరిశీలన

**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం స్థలాన్ని జిల్లా విద్యాధికారి రాజు మంగళవారం పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరగతుల నిమిత్తం పాఠశాలను సందర్శించినట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్లో టీచింగ్‌ఫ్రెండ్లీ క్లాస్‌రూమ్స్, స్పోర్ట్స్ గ్రౌండ్స్ తరగతి గదులను డీఈవో పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని వసతులు కల్పించి కార్పొరేట్ విద్యను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజులు, ఏఈ, సర్వేయర్, ఆర్ఐ, హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

## మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు: కలెక్టర్



**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 16న మండల కేంద్రాలు, మున్సిపల్ పట్టణాలలో నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఆమె టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు మంగళవారం పలు సూచనలు చేశారు. ముందస్తుగానే సభా వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోలు, తహశీల్దార్లతో, ఇతర మండలస్థాయి అధికారులతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, డీ ఆర్డీవో సాయన్న, ఆర్డీవో రాజేంద్రకుమార్, డీపీవో శ్రీనివాస్ రావు, అధికారులు పాల్గొన్నారు.



## రాజ్యాంగం స్ఫూర్తితోనే అందరికీ అభివృద్ధి ఫలాలు: కలెక్టర్

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** భారతరత్న అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితోనే దేశంలో అన్ని వర్గాల వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రాజ్యాంగంలో ఆలిండియా సర్వీసెస్ గురించి పొందుపర్చిన ఆర్టికల్ 311 ద్వారానే తాను ఐఏఎస్ కాగలిగానని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలోని పులాంగ్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆమె నివాళులు అర్పించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మేయర్ ఉమారాణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా ఛైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని వర్గాల వారు అభ్యున్నతి సాధించాలని అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉద్బోధించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ, ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్, డీటీసీ దుర్గా ప్రమీల, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి రాజగంగారాం, ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**అంబేడ్కర్‌కు ఘననివాళి..**


–మరిన్ని చిత్రాలు 2లో..


## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి





కామారెడ్డిలో బ్లాక్ స్పాట్లను పరిశీలిస్తున్న డీజీపీ, నిజామాబాద్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న శివధర్ రెడ్డి

**అక్షరటుడే, నిజామాబాద్ క్రైం:** ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో 44వ జాతీయ రహదారి చంద్రాయన్ పల్లి వద్ద వీఐడీఎస్‌ను ప్రారంభించారు. జాతీయ రహదారిపై డిఫెన్స్ డ్రైవింగ్ తప్పకుండా పాటించాలని ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు సూచనలు పాటిస్తూ ప్రయాణం చేయాలన్నారు. వాహనానికి వాహనానికి డిస్టెన్స్ ఉంచాలని వాహనం వేగంగా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు మనపై ఆధార పడ్డ వారికి కన్నీరు మిగిల్చరాదని.. సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతపై ఇతరులకు సైతం అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్ ఇన్‌ఛార్జి ఏసీపీ రాజా వెంకటరెడ్డి, ఆర్మూర్ ఏపీసీ వెంకట్‌రెడ్డి, డిచ్‌పల్లి సీఐ వినోద్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ట్రాఫిక్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ వినోద్, ఎస్సైలు ఆరిఫ్, సందీప్, ఈదార్ మేనేజర్ వర్ష, ప్రాజెక్ట్ మేనేజర్ వంశీధర్, టోల్ ప్లాజా మేనేజర్ వీరబాలు, సర్పంచ్ రఘు పాల్గొన్నారు.

### కామారెడ్డిలో బ్లాక్ స్పాట్స్ పరిశీలన

**అక్షరటుడే, కామారెడ్డి:** రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. కుప్రియాల్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ఆ ప్రాంతాన్ని పోలీసులు బ్లాక్ స్పాట్‌గా గుర్తించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి ప్రమాదాలను తగ్గించడానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు.

## పోస్టాఫీస్‌పై దొంగల దాడి..

**అక్షరటుడే, బాన్సువాడ:** పట్టణంలో యథేచ్ఛగా దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. వరుస ఘటనలతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. పోలీస్ స్టేషన్‌కు అతి సమీపంలో ఉన్న పోస్టాఫీస్‌ను లక్ష్యంగా చేసుకుని దొంగలు రాత్రి సమయంలో దాడికి దిగడం సంచలనంగా మారింది. బాన్సువాడ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న పోస్టాఫీస్‌లో సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న వాచ్‌మెన్ సాయిలు దొంగలను అడ్డుకునే ప్రయత్నం చేయగా, వారు కర్రలతో అతనిపై దాడి చేశారు. ఈ దాడిలో సాయిలు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే రక్తస్రావంతో కుప్పకూలిపోయాడు. అనంతరం దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు. అలజడిని గమనించిన స్థానికులు వెంటనే పోస్టాఫీస్‌కు చేరుకున్న అనంతరం పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనాస్థలికి చేరుకున్నారు. గాయపడిన సాయిలును వెంటనే బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు అతనికి ప్రాథమిక చికిత్స అందించి తలకు కుట్లు వేశారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసు పహారా పెంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




నిజామాబాద్ నగరంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్, మేయర్ ఉమారాణి, కలెక్టర్, సీపీ



నిజామాబాద్ నగరంలోని బీజేపీ ఆధ్వర్యంలో..



బాన్సువాడ పట్టణంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి..

# రాజ్యాంగ నిర్మాతకు ఘననివాళులు..

ఉమ్మడి జిల్లాలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితోనే దేశంలో అన్ని వర్గాల వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వక్తలు పేర్కొన్నారు. – అక్షరటుడే, నెట్‌వర్క్



ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో..



డీటీసీ, ఏసీపీ ఆధ్వర్యంలో..



టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..



జీజీహెచ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో..



నిజామాబాద్ నగరంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో..



కామారెడ్డి ఎస్పీ కార్యాలయంలో..




లింగంపేట్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



సీపీఎం ఆధ్వర్యంలో..



గాంధారిలో..



ఎల్లారెడ్డి లో బీజేపీ ఆధ్వర్యంలో..



ఎల్లారెడ్డిలో..



ఆర్మూర్ మండలం మచ్చర్లలో..





ఎల్లారెడ్డిలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో..



మాజీ మేయర్ సంజయ్ ఆధ్వర్యంలో..



రామేశ్వరపల్లిలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి



అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి




ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో...



ఆర్మూర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో...



ఆర్మూర్‌లో..



ఆర్మూర్ మండలం గోవింద్ పేట్‌లో..



ఆర్మూర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో..



ఆర్మూర్ పీఆర్‌టీయూ ఆఫీస్‌లో..



ఆర్మూర్ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో..



ఆటో యూనియన్ ఆధ్వర్యంలో..



భిక్కనూరులో ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో..



లింగంపేట బైక్ ర్యాలీ

బాన్సువాడలో తపస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో..

ఆర్మూర్ పట్టణ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

నందిపేట్‌లో..



నగరంలోని మెడికల్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళి..

పోచంపాడ్‌లో..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ జెన్‌కో ఆఫీస్‌లో..

వ్యవసాయ మార్కెట్ కమిటీలో..

## ఉత్తమ విద్యార్థులకు ఘనసన్మానం



**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఇటీవల ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్పంచ్ అయ్యల సాయిలు ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో కూడా పోటీ తత్వంతో చదువుకొని మరిన్ని ఉన్నత మైన స్థానాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, సభ్యులు పంచాయతీ కార్యదర్శి, జీపీవో, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్మన్ పద్మశ్రీకాంత్, వైస్ ఛైర్మన్, మండల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, మండల గ్రామ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని సుమారు 70మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన



**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మండలంలోని కల్యాణి గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలు, హెల్మెట్ ప్రాముఖ్యతను సీఐ రాజిరెడ్డి, ఎస్సై మహేష్ వివరించారు. రోడ్డు భద్రతాలు పాటిస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ చూడ నవ్య, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, సెక్రెటరీ, జీపీవో తదితరులు పాల్గొన్నారు.

## గొట్టుముక్కలలో చలివేంద్రం ఏర్పాటు



**అక్షరటుడే మాక్లూర్:** మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఇటీవల మరణించిన తుటిచర్ల భూమయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుటుంబసభ్యులు దీనిని నెలకొల్పారు. సర్పంచ్ సువర్ణ చలి వేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల సౌకర్యార్థం తాగునీటి వసతి ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒడ్డెన్న, మాజీ సర్పంచ్ ప్రవీణ్, గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో గ్యాస్ సిలిండర్ల ఆటో బీభత్సం..

**అక్షరటుడే, కామారెడ్డి:** పట్టణంలో గ్యాస్ సిలిండర్ల ఆటో బీభత్సం సృష్టించింది. అదుపు తప్పిన ఈ ఆటో ఓ కారు, బైక్‌ను వేగంగా ఢీకొట్టింది. పట్టణంలో ఓ గ్యాస్ కంపెనీకి చెందిన సిలిండర్లు సరఫరా చేసే ట్రాలీ ఆటో అదుపు తప్పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద రోడ్డుపక్కనే ఉన్న కార్, బైక్‌ను వేగంగా ఢీకొట్టింది. అలాగే పక్కనే ఉన్న ఓ ఆలయాన్ని సైతం ఢీకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు. అనంతరం ఆటోడ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ ప్రమాదంలో ఆటో ముందుభాగం నుజ్జునుజ్జయ్యింది.